# అభివృద్ధి, సంక్షేమాన్ని గెలిపించండి

## బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు


అన్నపురెడ్డిపల్లి: బీఆర్ఎస్‌లో చేరిన వారితో మెచ్చా నాగేశ్వరరావు

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 11: సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించింది. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. ఈ అభివృద్ధిని, సంక్షేమాన్ని గెలిపించాలి. కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గద్దెనెక్కించాలి'' అని, నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు ఆధ్వర్యంలో రాజాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దావా రామయ్య, కన్నెబోయిన ఉపేంద్ర, మారుతి విజయ్ శనివారం మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. దమ్మపేట మండలం తాటి సుబ్బన్నగూడెంలోని మెచ్చా స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. ఈ రెండూ కొనసాగాలంటే.. కేసీఆర్ ప్రభుత్వం రావాల్సిందేనని అన్నారు. బీఆర్ఎస్ గెలుపునకు పార్టీ నాయకులు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 13న దమ్మపేటలో జరిగే సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు–నాయకులు మామిళ్లపల్లి రామారావు, కొత్తూ రు వెంకటేశ్వరరావు, జంగాల ఉమామహేశ్వరరావు, మామిళ్లపల్లి లక్ష్మణరావు, నర్సారెడ్డి, మాధవరెడ్డి, రాములు, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

### పల్లె పల్లెనా ఇంటింటి ప్రచారం

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 11: మెచ్చా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు మండల వ్యాప్తంగా పల్లె పల్లెనా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి రాజాపురంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు చెందిన 25 కుటుంబాల వారు సుధాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సుధాకర్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మామిళ్లపల్లి రామారావు, లక్ష్మణరావు, చెన్నారెడ్డి, లక్ష్మీనారాయణ, సురేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మారుతి రాములు, కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 11: మండలంలోని వినాయకపురం, గుమ్మడవల్లి, నందిపాడు, దురదపాడు, మొద్దులగూడెం, రెడ్డిగూడెం గ్రామాల్లో నాయకులు ఇంటింటికీ వెళ్లి మ్యానిపెస్టో కరపత్రాలను పంచారు. బిర్రం వెంకటేశ్వరరావు, మారుతి లలిత, ఉప్పల సతీష్, రాజశేఖర్, జక్కుల నాగేశ్వరరావు, తుంగల మల్లికార్జునరావు, పుట్టా సత్యం, వెంకటేశ్వరరావు, పి.శ్రీను, రాము, సత్యం, రాజు, తాటి రాజు, మహేశ్వరరెడ్డి, బైటా ధర్మారావు పాల్గొన్నారు.

చంద్రుగొండ, నవంబర్ 11: మండంలోని రావికంపాడు గ్రామంలో నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. భూపతి రమేష్, చిమట పుల్లయ్య, ఆనంగి తిరుపతయ్య, మెంతుల నరసింహారావు, ఆనంగి సర్వారు, ఇమ్మడి పెద్దలాలయ్య, రాఘవులు, ఇమ్మడి రామరావు, ముక్తేశ్వరరావు, మల్లికార్జునరావు, పాపారావు, భూక్యా హర్జ, ఇస్లావత్ వెంకన్న పాల్గొన్నారు.


అన్నపురెడ్డిపల్లి: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బోయినపల్లి సుధాకర్‌రావు


అశ్వారావుపేట రూరల్: వినాయకపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు


మాట్లాడుతున్న ఎస్సై షాహీనా

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 11: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై షాహీనా హెచ్చరించారు. కోడ్‌పై ఆమె శనివారం మండలలోని రాజాపురంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సమావేశం నిర్వహించేందుకు అనుమతి తీసుకోవాలని, రోడ్లపై జనం గూమిగూడి ఉండకూడదని, రాత్రి 10.00 నుంచి ఉదయం 6.00 గంటల వరకు ప్రచారం చేయకూడదని చెప్పారు. వీటిని ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## రూ.1.22 లక్షలు సీజ్

అశ్వారావుపేట, నవంబర్ 11: కారులో తరలిస్తున్న రూ.1.22 లక్షలను పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాలు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జంగారెడ్డిగూడేనికి చెందిన సీహెచ్ రామిరెడ్డి, కారులో శనివారం అశ్వారావుపేట వస్తున్నారు. స్థానిక రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ఆ కారును పోలీసులు తనిఖీ చేశారు. రూ.1.22 లక్షలను గమనించారు. సరైన ఆధారాలు చూపకపోవడంతో ఆ నగదును సీజ్ చేశారు.

## రాఘవయ్యకు జూలూరి నివాళి


రాఘవయ్యకు నివాళి అర్పిస్తున్న జూలూరి గౌరీశంకర్

దమ్మపేట రూరల్, నవంబర్ 11: రాష్ట్ర సచివాలయం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, మండంలోని నాచారం గ్రామానికి చెందిన నరుకుళ్ల త్రినాథ్ తండ్రి రాఘవయ్య ఇటీవల మృతిచెందారు. త్రినాథ్‌ను నాచారంలోని ఆయన ఇంటి వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరిశంకర్ శనివారం పరామర్శించారు. రాఘవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట అన్నపురెడ్డిపల్లి శివాలయం ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు ఉన్నారు.

## వైరా నియోజకవర్గంలో విశేష స్పందన

కొణిజర్ల, నవంబర్ 11: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ శనివారం చేపట్టిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఊరూరా ఆ పార్టీ శ్రేణులు పూలవర్షం, మేళతాళాలు, నృత్యాలతో బొట్టు పెట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటు వేసి తనను మరోమారు ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కారు గుర్తుకే మా ఓటు అంటూ జైకేసీఆర్.. జై మదన్‌లాల్ అంటూ ఓటర్లు నినదించారు.

వైరా టౌన్, నవంబర్ 11: వైరా 9వ వార్డు రాజశేఖర్ నగర్‌లో నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రతిఒక్కరికి కెసిఆర్ సంక్షేమ పథకాలను చూపిస్తూ కెసిఆర్ మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మద్దెల రవి, కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, కాపా మురళీకృష్ణ, కోటయ్య, మాదినేని సునీత, దుర్గాప్రసాద్, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, లగడపాటి ప్రభాకర్, మాదినేని ప్రసాద్, వెంకటనారాయణ, తన్నీరు జ్యోతి, వజినేపల్లి చక్రవర్తి, నరేశ్, సురేందర్ పాల్గొన్నారు.

వైరా రూరల్, నవంబర్ 11: వైరా మండలం విప్పమడక గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైరా రూరల్, నవంబర్ 11: దాచాపురం గ్రామంలో సొసైటీ డైరెక్టర్ ఐలూరు కృష్ణారెడ్డి అధ్యక్షతన బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. పది మంది ఓటర్లకు ఒక బూత్ కమిటీ సభ్యుని ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు వివరిస్తూ బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసేలా ఓటర్లను చైతన్యవంతులను చేయాలని వివరించారు.

# రైతు బీమా.. బాధితులకు ధీమా

**అన్నదాత కుటుంబాలకు ప్రభుత్వ అండ**
**మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.5 లక్షలు**
**'పేట' నియోజకవర్గంలో 872 మందికి పరిహారం**

అశ్వారావుపేట, నవంబర్ 11: వ్యవసాయం, అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. దేశానికి వెన్నుముక అయిన అన్నదాతను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నది. వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నది. వడ్డీ వ్యాపారుల నుంచి విముక్తి కల్పిస్తూ 'రైతుబంధు' పథకంతో పెట్టుబడి సాయం అందిస్తున్నది. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నది. విత్తనాల కొరత లేదు. కొనుగోలు కేంద్రాల ద్వారా పంట సేకరిస్తున్నది. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించింది. రైతు కుటుంబాలకు ఆర్థిక ధీమా లక్ష్యంతో 'రైతు భీమా'కు శ్రీకారం చుట్టింది.

### నాలుగేళ్లలో రూ.43.60 కోట్ల పరిహారం

ఇంటి పెద్దగా ఉన్న రైతు మరణిస్తే.. ఆ కుటుంబానికి ఆర్థిక తోడ్పాటుగా ఉండేందుకు రైతు బీమా పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారు. ఒక్కో రైతుకు ప్రీమియం కింద రూ.3,486ను బీమా సంస్థలకు ప్రభుత్వం చెల్లిస్తున్నది. 2018లో అమల్లోకి వచ్చిన ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు అశ్వారావుపేట నియోజకవర్గంలో మృతిచెందిన 872 మంది రైతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున రూ.43.60 కోట్ల పరిహారం అందించింది. 2018లో 114 మంది రైతులు మృతిచెందారు. వారి కుటుంబాలకు రూ.5.70 కోట్లు అందాయి. 2019లో 146 మంది రైతులు మరణించగా రూ.7.30 కోట్లు, 2020లో 233 మంది రైతులు మృతిచెందగా రూ.11.65 కోట్లు, 2021లో 193 మంది మృతిచెందితే రూ.9.65 కోట్లు, 2022లో 166 మంది రైతులు మరణిస్తే రూ.8.30 కోట్లు, 2023 నవంబర్ వరకు 20 మంది రైతులు చనిపోతే వారి కుటుంబాలకు మొత్తం రూ.1 కోటి చొప్పున బీమా కంపెనీలు అందించాయి.



### అప్పులు తీర్చా.. పెళ్లి చేశా..



నా భర్త అర్జున్, కిడ్నీ వ్యాధితో చనిపోయాడు. ఆయన ఉన్నంత కాలం వ్యవసాయం జీవనాధారంగా బతికాం. అప్పటికే కొద్దిపాటి అప్పులు ఉన్నాయి. అమ్మాయి పెళ్లికి వచ్చింది. అప్పుడు రైతు బీమా డబ్బులు రూ.5 లక్షలు అందాయి. వాటితో అప్పులు తీర్చాను. అమ్మాయి పెళ్లి కూడా చేశాను.

**- ధరావత్ లక్ష్మి, చంద్రుగొండ**

### కష్టకాలంలో ఆదుకుంది



నేను ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వండుతాను. నా భర్త నారాయణ అనారోగ్యంతో చనిపోయాడు. ప్రభుత్వం నుంచి రైతు బీమా కింద రూ.5 లక్షలు వచ్చాయి. ఆ డబ్బుతో అమ్మాయిని చదివించాను. ఇద్దరు అబ్బాయిలకు పెళ్లి చేశాను. కష్టకాలంలో మమ్మల్ని ఆ డబ్బే ఆదుకుంది.

**- శిట్టి వెంకటరమణ, అన్నపురెడ్డిపల్లి**

## గురు స్పందన పురస్కార్ అవార్డు

కొణిజర్ల, నవంబర్11: మండలంలోని పల్లిపాడుకు చెందిన ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్‌కు గురు స్పందన పురస్కార్–2023 అవార్డును అందజేశారు. ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల స్థాయిలో శనివారం జరిగిన ఆ సంస్థ టీచర్స్ రిలేషన్ ఇన్ ఎడ్యుకేటింగ్ ఫర్ నేషనల్ డెవలప్‌మెంట్ (జాతీయ అభివృద్ధిలో వక్తల పాత్ర) లో భాగంగా గురుస్పందన పురస్కార్–2023 అవార్డును స్పందన యద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ యద శామ్యూల్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా శామ్యూల్‌రెడ్డి మాట్లాడుతూ బలవనర్మరణాలు లేని భారతదేశాన్ని చూడడం సంస్థ ముఖ్య ఉద్దేశమని, అందులో భాగంగా ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ చేపట్టిన కార్యక్రమం ఎంతో మంది విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిందన్నారు. ఇప్పటి వరకు సుమారు 25 మందిని ఆత్మహత్య ప్రయత్నం నుంచి రక్షించినట్లు చెప్పారు.